క్లుప్తంగా

వ్యక్తిపై కేసు

కమలాపూర్ : మండలంలోని గుండేడుకు చెందిన మేకల కనకయ్య ఓ మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించినందుకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరభద్రరావు బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గుండేడుకు చెందిన ఓ మహిళ మంగళవారం రాత్రి ఒంటరిగా ఇంటికి వెళ్తోంది. అదే గ్రామానికి చెందిన కనకయ్య ఆమె చేయి పట్టుకొని స్థానిక ప్రభుత్వ పాఠశాలలోకి బలవంతంగా లాక్కెళ్తుండగా ఆమె గట్టిగా కేకలు వేసింది. దీంతో అటుగా వెళ్తున్న వారు అక్కడకు వచ్చేసరికి కనకయ్య అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు కనకయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దామెరలో పలువురిపై కేసు నమోదు

దామెర : దాడిచేసిన ఘటనలో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొంక అశోక్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు.. మండల కేంద్రానికి చెందిన గైకోటి శ్రీనుకు చెందిన గోడ, గేటును అదే గ్రామానికి చెందిన కదం నగేష్, కదం రాణి, సుకినె రవీందర్, సుకునె రాజేశ్వరి, హింగె యాదగిరి కూల్చేస్తున్నారు. ఈ క్రమంలో అడ్డుకునే ప్రయత్నం చేసిన గైకోటి శ్రీను, గైకోటి శ్రీలత, గైకోటి అన్నమ్మ, కదం బుచ్చయ్యపై వారు దాడిచేసి గాయపరిచారు. కాగా బాధితుల ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడినవారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

సన్మానం



శాయంపేట : మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాశ్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడిగా ఇటీవల నియామకమైన సందర్భంగా బుధవారం వరంగల్ మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మాజీ సర్పంచ్ రవి, గ్రామ పెద్దలు లక్ష్మీనారాయణ, రవీందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

కుర్చీల బహూకరణ



దామెర : క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఊరుగొండలో గల మూడు చర్చీలకు రేవూరి మిత్ర మండలి ఆధ్వర్యంలో 30 కుర్చీలు బహూకరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు కూనాటి రామకృష్ణారెడ్డికి పాస్టర్లు ఆశీర్వచనాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో భూపతి రమేశ్, చెట్టుపల్లి మధూకర్, మోటె సాంబయ్య, కోల రాజు, ముక్కెర సాంబయ్య, జన్ను సారయ్య, కుమాస్వామి, ఓదేలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి అభిషేకం



శాయంపేట : మండల కేంద్రంలోని మత్స్యగిరిస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి మండలపూజా సందర్భంగా దేవాలయంలోని అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహానికి ఆలయ చైర్మన్ గురుస్వామి, సామల భిక్షపతి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులు అయ్యప్ప అష్టోత్తరాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు రమేశ్, బొల్లెపల్లి సదానందం, మార్త సుమన్, గట్టు కిషన్, గోరంటల ప్రశాంత్, కందగట్ల రమేశ్, బాసాని మల్లికార్జున్, బాలకృష్ణ, లోకలబోయిన కుమారస్వామి, కోమటి రవికమల్, మార్త మాధవ్, చంటి, శ్రీకాంత్, హరిబాబు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్లకు ఘన సన్మానం



కేయూ క్యాంపస్: ఇటీవల కర్ణాటక బెల్గాం జిల్లాలో నిర్వహించిన జాతీయ స్థాయి ఎన్‌సీసీ కేడెట్ల ట్రెక్కింగ్ క్యాంపులో హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎయిర్‌వింగ్ కేడెట్లు అనిల్‌కుమార్, నవీన్, మహేష్ పాల్గొని ప్రతిభ కనబర్చి మొదటి బహుమతి సాధించారు. వారిని ప్రిన్సిపాల్ జ్యోతి, తదితరులు కళాశాలలో బుధవారం అభినందించారు. చదువులోనూ రాణించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్ల రమేష్, ఎన్‌సీసీ అధికారి ఫ్లయింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలను ఆచరించాలి

- ఎమ్మెల్యేలు, కడియం, గండ్ర, కేఆర్
- భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు
- ఆశీర్వాదాలు పొందిన పలువురు



నడికూడ : చర్చిలో కేక్ కట్‌చేస్తున్న చిన్నారులు, క్రైస్తవులు



శాయంపేట : సీఎస్ఐ చర్చి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



ఐనవోలు : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



ధర్మసాగర్ : ఎమ్మెల్యే కడియం దంపతులను ఆశీర్వదిస్తున్న పాల్సన్‌రాజ్



కమలాపూర్ : ఉప్పల్‌లో మాట్లాడుతున్న ప్రణవ్

ధర్మసాగర్ : ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వాన్ని ఆచరించడంతో పాటు మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికి ఆదర్శనీయమని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా బుధవారం మండలంలోని కరుణాపురం క్రీస్తు జ్యోతి ప్రార్థనా మందిరంలో కడియం శ్రీహరి, ఆయన సతీమణి వినయరాణితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత దేశం సర్వమతాల సమ్మేళనమని అన్నారు. అందరినీ ప్రేమించాలి, శాంతి మార్గంలో నడవాలి అనే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయ మన్నారు. ఆసియాలోనే అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన కరుణాపురం క్రీస్తు జ్యోతి ప్రార్థనా మందిరానికి ప్రపంచస్థాయి గుర్తింపు దక్కిందని కొనియాడారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్సన్ రాజ్, గోపు జయప్రకాశ్, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో గల చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్‌చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

శాయంపేట : మండల కేంద్రంలోని పెంతెకొస్తు, సీఎస్ఐ, షారోన్, కాట్రపల్లిలోని సీఎస్ఐ, కొత్తగట్టు సింగారంలోని దివ్య బాల యేసు మందిరంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని కేక్ కట్‌చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచ శాంతి కోసం ప్రజలను రక్షించేందుకు క్రీస్తు జన్మించాడని అన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలతో ఆరాధనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు అనిల్, రవిపాల్, సదానందం, సురేష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చక్రపాణి, బాబు, రఘువరణ్ పాల్గొన్నారు.

కమలాపూర్ : ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శణీయమని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్ అన్నారు. మండల వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ సీబీసీలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ప్రణవ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఏసుక్రీస్తు ప్రపంచానికి శాంతిని, కరుణను, ప్రేమను పరిచయం చేసి సన్మార్గం వైపు దారి చూపారన్నారు. అలాగే తెలుగు బాప్టిస్టు చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో డాక్టర్ పుల్ల శ్రీనివాస్, బండి కిషన్ పాల్గొని క్రిస్మస్ కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘంలోని పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. పాస్టర్లు, క్రైస్తవులు సాల్మన్ రాజ్, మధు ప్రణయ్, ఏసుదాసు, ఆనంద్, ప్రసాద్, పాలు, ఫ్రాన్సిస్, జక్కయ్య, క్రిష్టఫర్, మహేష్‌కుమార్, సన్నీ, నవీన్, సందీప్‌కుమార్, సందీప్, కొంరయ్య, యోసేబు, జాన్‌వెస్లీ, శ్రీకాంత్, కుమారస్వామి, రాజేందర్, రవీందర్, మాజీ సర్పంచ్ చరణ్‌పటేల్, రవీందర్ పాల్గొన్నారు.

పరకాల : క్రిస్మస్ పర్వదిన వేడుకలను పట్టణంలో క్రైస్తవులు బుధవారం సంబురంగా జరుపుకొన్నారు. చర్చిలకు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సీఎస్ఐ సెయింట్‌పాల్స్ చర్చిలో క్రైస్తవులు ఆలపించిన పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, కౌన్సిలర్ మడికొండ సంపత్, పాస్టేట్ చైర్మన్ జాన్‌పాల్, మిషనరీ ఇన్‌చార్జ్ ప్రతుష్‌బాబు, సంఘ నాయకులు జాన్సన్, సుగుణాకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వేలేరు : మండలంలోని వివిధ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఏసుక్రీస్తు జన్మవృత్తాంతాన్ని తెలిపే పశువుల పాక, క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేశారు. ఏసు జననం, బైబిల్‌లోని సందేశాలను ఫాదర్లు, పాస్టర్లు భక్తులకు వినిపించారు. వేలేరు సెయింట్ ఫ్రాన్సిస్ చర్చిలో ఫాదర్ కిరణ్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేట్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎల్కతుర్తి : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ మత గురువులు మంగళవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లోని వివిధ గ్రామాలతో పాటు స్థానిక కార్మెల్ చర్చిలో బుధవారం ఆలయ గోపురంలో బాల ఏసు ప్రతిమను ప్రతిష్ఠించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే ఎస్సీ కాలనీలోని బేతేల్ ప్రార్థనా మందిరం, ముల్కనూరు, కొత్తపల్లి చర్చిల్లో పిల్లలు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థనలు నిర్వహించారు. వివిధ వేషాధారణలో నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.

నడికూడ : మండలంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. రాయపర్తి, పులిగిల్ల, నర్సక్కపల్లి గ్రామాల్లో గల చర్చిల్లో కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకొన్నారు.

ఐనవోలు : క్రీస్తు కృప, కటాక్షాలు ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రోమన్ క్యాథలిక్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా స్వంత నిధులతో 700 మంది పాస్టర్ల కుటుంబాలకు బట్టలు పంపిణీ చేశానన్నారు. శాంతి, సహనం, కరుణ ప్రతిఒక్కరూ కలిగి ఉండాలని జీసస్ బోధించారని, ఆ మాటలు అనుసరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ ఉన్నారు.



ఎల్కతుర్తి : కొత్తపల్లి చర్చిలో..



వేలేరు : కేక్ కట్‌చేస్తున్న ఫాదర్ కిరణ్‌కుమార్



ధర్మసాగర్ : కేక్ కట్‌చేస్తున్న ఫాదర్



కమలాపూర్‌లో..

‘అనవసర గొడవల్లో తలదూర్చొద్దు’



శాయంపేట : మండలంలోని రౌడీషీటర్లు అనవసర గొడవల్లో తలదూర్చొద్దని ఎస్సై పరమేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. రౌడీషీటర్లు శాంతి భద్రతలకు ఆటకం కలిగించొద్దని, గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని సూచించారు. రౌడీషీటర్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్సైని కలిసిన నాయకులు



శాయంపేట : ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జక్కుల పరమేశ్‌ను బుధవారం మాజీ ఉపసర్పంచ్ సుమన్, బీఆర్ఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. మండల యూత్ అధ్యక్షుడు మోహన్, శాయంపేట టౌన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజేందర్, నాయకులు విజయ్‌కుమార్, కరణ్‌బాబు పాల్గొన్నారు. అలాగే ఎస్సై జక్కుల పరమేశ్‌ను హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు దేవేందర్ శాలువాతో సత్కరించారు.

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై దాడి సరికాదు

ఐనవోలు : మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవేంద్ర నగర్ (కాప్రా) రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమేశ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ట్రెంగ జిల్లా అధ్యక్షుడు, ఆర్ఐ మరుపట్ల మల్లయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విధి నిర్వాహణలో భాగంగా ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తుండగా ఆర్ఐపై దుండగులు దాడికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

గుట్కా, అంబర్ విక్రయిస్తే కేసులు



గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

శాయంపేట : మండలంలోని కిరాణాషాపుల నిర్వాహకులు గుట్కా, అంబర్ ప్యాకెట్లు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై పరమేశ్ హెచ్చరించారు. గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు మండలంలోని వసంతాపూర్ గ్రామానికి చెందిన కోసరి గోపాల్ కిరాణంలో బుధవారం తనిఖీలు చేయగా రూ.22వేల 500 విలువచేసే గుట్కా ప్యాకెట్లు లభించినట్లు వెల్లడించారు. గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసి గోపాల్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లోని కిరాణాషాపుల్లో ఎవరైన గుట్కాలు విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరమని సూచించారు.

కాంగ్రెస్ నాయకుల బ్లాంకెట్ల పంపిణీ

కాజీపేట అర్బన్: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కాజీపేట మండల పరిధిలోని కడిపికొండ, భట్టుపల్లి, కొత్తపల్లి, తరాలపల్లి, కుమ్మరిగూడెం గ్రామాల్లో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్.దిలీప్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు బుధవారం బ్లాంకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బస్కెశ్రీలేఖ, నాయకుడు కర్ర హరీష్‌రెడ్డి, కట్కూరి రేవంత్, బస్కె ప్రణయ్, ఆకారపు శివాజీ, రవి, జక్కుల రాజు, కృష్ణ, హరిచందర్, శ్రీనివాస్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

అసమానతలకు మనుధర్మశాస్త్రమే కారణం



కమలాపూర్ : మాట్లాడుతున్న డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్



ఆత్మకూరు : మనుధర్మ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

కమలాపూర్ : సమాజంలో నెలకొన్న అనేక అసమానతలకు, కుల వివక్ష, అంటరానితనం, స్త్రీలపై జరిగే దాడులు, దౌర్జన్యాలకు మనుధర్మశాస్త్రమే కారణమని, అందుకే దానిని 1927వ సంవత్సరం డిసెంబర్ 25న అంబేడ్కర్ దహనం చేశారని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ తెలిపారు. బుధవారం మండలంలోని గూనిపర్తిలో డీబీఎఫ్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించే ముందు మను ధర్మశాస్త్రమే అమల్లో ఉందని, శూద్ర, అతిశూద్ర కులాలకు, స్త్రీలకు ఎలాంటి హక్కులు లేకుండా బానిసలుగా మార్చిందని అన్నారు. కానీ భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు రక్షణ కవచంగా ఉంటుందని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ మండల అధ్యక్షుడు మోరే ఐలయ్య, నాయకులు మోరే రంజిత్, రవి, భూషన్న, మొగిలి, కొమురయ్య, సారయ్య, మొగిలి, చిన్నరాజయ్య, సుభద్ర పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలంలోని అక్కంపేట, నాగయ్యపల్లి గ్రామాల్లో బుధవారం డీబీఎఫ్ నాయకులు మనుధర్మ ప్రతులు, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చిత్రపటాన్ని దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ.. కేంద్రంలో మనుధర్మశాస్త్రాన్ని అమల్లోకి తేవాలనే కుట్ర జరుగుతోందన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్, అశోక్, సురేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సుపరిపాలన అందించిన నాయకుడు వాజ్‌పేయి



దామెర : వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న విజయ్‌చందర్‌రెడ్డి



పరకాలలో..



ధర్మసాగర్‌లో..

దామెర : దేశ ప్రజలకు సుపరిపాలన అందించిన నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బుధవారం మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలో నిర్వహించిన జయంతిలో ఆయన పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పీహెచ్‌సీ, పోలీస్‌స్టేషన్ ఆవరణలో పండ్లు పంపిణీ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాంరెడ్డి, శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, నియోజకవర్గ కోకన్వీనర్ రతన్‌కుమార్, చందర్, సాంబరాజు, రమేశ్, రమణారెడ్డి, సుధాకర్, కొమురయ్య, సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : భారత దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బీజేవైఎం మండల అధ్యక్షుడు గాజా శ్యాంసుందర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు విజయరావు, సుభాష్, సంపత్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సదానందం, విజయ్, సాంబరాజు, కార్తీక్, శ్రీనివాస్, కిషన్, నాగరాజు, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని మండల కేంద్రంలో బీజేపీ నాయకులు బుధవారం నిర్వహించారు. జిల్లా సభ్యత్వ ప్రముఖ్ జన్నె మొగిలి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సహ ప్రముఖ్ మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, బూత్ అధ్యక్షులు చంద్రమౌళి, నవీన్, రాజేష్, సుమన్, తిరుపతి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బీజేపీ నాయకులు బుధవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో నిర్వహించారు. బస్టాండ్ కూడలీ వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి పృధ్వీరాజ్, నాయకులు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు కొమురయ్య, కిషన్, శ్రీనివాస్, రాణా, శ్రీనివాస్, సదానందం, సాయి, దీపక్, భాస్కర్, సతీష్ పాల్గొన్నారు.

పరకాలలో..

పరకాల : రాజకీయ చతురతతో పాటు స్వచ్ఛమైన రాజకీయాలే దేశానికి ముఖ్యమనే నిర్ణయంతో దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టిన గొప్ప రాజకీయ వేత్త మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు కొనియాడారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో అటల్ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఆయన హాజరై కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్‌పీ జయంత్‌లాల్, జిల్లా కార్యదర్శి రామన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాజవీర్, మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, కౌన్సిలర్స్ పూర్ణాచారి, భద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బీజేపీ ఎన్నికల జిల్లా ఇన్‌చార్జ్ మొగిలి



మాట్లాడుతున్న మొగిలి

శాయంపేట : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ ఎన్నికల జిల్లా ఇన్‌చార్జ్ మొగిలి సూచించారు. బుధవారం మండలంలోని బూత్ కమిటీని ఎన్నుకున్నారు. 304 బూత్ అధ్యక్షుడిగా శ్రీరాముల తిరుపతి, ప్రధాన కార్యదర్శులుగా నూనె శ్రీకాంత్, పల్లెబోయిన తిరుపతి, కుక్కల వేణు, నూనె వెంకటేష్, కొటం శివ, మస్కె దిలీప్‌ను ఎన్నుకున్నారు. అనంతరం మొగిలి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, నాయకులు భూతం తిరుపతి, మోతే విక్రమ్, కన్నబోయిన రమేష్ పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

ఎంజీఎం: రక్తదానం చేస్తే మరొకరి ప్రాణదానం చేసినట్లేనని రైల్వే కార్మిక సంఘాల నాయకుడు ముత్యాల విజయ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎంజీఎం ఆస్పత్రిలో విజయ్‌తో పాటు మరో ఐదుగురు బుధవారం రక్తదానం చేశారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వరుణుడి భయం

చిరుజల్లులతో కలవరం

ఖిలా వరంగల్: బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ప్రభావంతో రైతుల్లో వరుణుడి భయం మొదలైంది. వరంగల్ జిల్లాలో చిరుజల్లులు కురుస్తున్నాయి. ప్రస్తుతం వరికోతలు 80శాతం పూర్తయ్యాయని అధికారులు చెబుతున్నారు. గతంలో పోలిస్తే ఈసారి జిల్లాలో వరికోతలు ఎక్కువగా యంత్రాలతోనే జరిగాయి. ఎక్కువశాతం రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించారు. జిల్లాలో తొలుత 204 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు చేరుకోవడంతో ఇప్పటికే 80పైగా కొనుగోలు కేంద్రాలను ఎత్తివేశారు. వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికతో రైతులు అప్రమత్తమయ్యారు. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు పరుగులు పెడుతున్నారు. వర్షం కారణంగా యంత్రాల సహాయంతో చేపడుతున్న వరికోతలను నిలిపివేశారు. కోసిన ధాన్యం త్వరగా ఆరేందుకు రహదారులపై ఆరబోశారు. వర్షాలకు తడవకుండా ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతుల వద్ద సరైన టార్పాలిన్లు లేక అవస్థలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంత్రాల్లో కల్లాల్లోని ధాన్యాన్ని ఇంటికి తరలిస్తున్నారు. రైతులను మండల వ్యవసాయ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ధాన్యం తడవకుండా జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.



రోడ్డుపై ఆరబోసిన ధాన్యంపై కప్పిన టార్పాలిన్లు



బస్తాలో ధాన్యం నింపి తరలిస్తున్న అన్నదాతలు

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాకేష్ వర్మ (S.R) : 9885438059 (హన్మకొండ)
వి. రాజ్‌కుమార్ యాదవ్ (S.R) : 9966290903 (ఎల్కతుర్తి)
ఎం. మధు (S.R) : 8639566261 (పరకాల)
కె. సుధాకర్ రెడ్డి (A.C.O) : 9177258410 (హన్మకొండ)